RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 379 | 19 మంగళవారం మే 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

### బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం

# దేశానికే అవమానం

**: కేటీఆర్**

- పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు అరెస్ట్
- ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు
- నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ
- బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని



ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.



### కేబీఆర్ పార్కు వద్ద

## చెట్ల నరికివేత...

### సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్కు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తదుపరి విచారణ వరకు చెట్లను కొట్టేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పార్కు పరిధిలో పర్యావరణపరంగా సున్నిత ప్రాంతంలో 25 నుంచి 30 మీటర్ల పరిధిలో ఉన్న చెట్లను కొట్టివేయవద్దని ఆదేశించింది. ఈ పనుల కోసం పార్కు పరిధిలో సుమారు 1,300 చెట్లు నరికేస్తున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. చెట్లు తొలగించడానికి ప్రణాళిక ఏమైనా ఉందా? చెట్లు తొలగించకుండా నిర్మాణం చేయవచ్చా? అని న్యాయస్థానం ప్రశ్నించింది. అలాంటి ప్రణాళిక ఏమీ లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రభుత్వమే చెట్లను తొలగిస్తోందని ఆరోపించారు. వాదనల అనంతరం ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 27కు వాయిదా వేసింది.

## బండి భగీరథ్ అరెస్ట్.. కేంద్రానికి సంబంధం లేదు

**: కిషన్ రెడ్డి**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్ట్ కావడంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించారు. భగీరథ్ ఇప్పటికే సరెండర్ అయ్యాడని గుర్తుచేశారు. ఇక దానిపై చర్చించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఈ కేసుతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. పూర్తిగా రాష్ట్ర పోలీసులే ఈ వ్యవహారాన్ని చూసుకుంటారని వివరించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ......... ప్రతిపైసా కేంద్రానిదే

మరోవైపు ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రతిపైసా కేంద్రమే ఇస్తోందని వెల్లడించారు. అయినా రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సన్న వడ్లకు రాష్ట్రం బోనస్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యంపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారని.. వారికి రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. మంత్రులు స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను పర్యవేక్షించాలని సూచించారు.

### ప్రభుత్వ బ్యాంకులు, బీమా సంస్థలకు

# కేంద్రం కీలక ఆదేశాలు!

ఖర్చులను భారీగా తగ్గించుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రభుత్వ బీమా సంస్థలు, ఆర్థిక సంస్థలకు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు చర్యల్లో భాగంగా ప్రయాణాలపై తీవ్ర ఆంక్షలు విధించడంతో పాటు దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) వంటి దిగ్గజ సంస్థలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉద్యోగులకు వర్తించనున్నాయి. కేంద్ర ఆర్థిక సేవల విభాగం జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం.. అత్యవసరమైతే తప్ప అన్ని రకాల సమావేశాలు, సమీక్షలు, సంప్రదింపులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే నిర్వహించాలి. సంస్థల చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల (సీఈఓ) విదేశీ ప్రయాణాల్లో పరిమితి పాటించాలని తెలిపింది. సాధ్యమైనంత వరకు విదేశీ సమావేశాలకు వర్చువల్‌గానే హాజరుకావాలని పేర్కొంది. వీటితో పాటు, ప్రధాన కార్యాలయాలు, బ్రాంచ్ ఆఫీసుల్లో ప్రస్తుతం అద్దెకు వాడుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో వీలైనంత వరకు ఎలక్ట్రిక్ కార్లను ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉద్రిక్తతల వల్ల ఏర్పడే ఆర్థిక ప్రభావాలను తట్టుకునేందుకు.. ఖర్చులను తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని ప్రధానమంత్రి మోదీ గతవారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. పశ్చిమాసియాలో సుదీర్ఘకాలంగా సాగుతున్న ఉద్రిక్తతల వల్ల దేశ ఆర్థిక వృద్ధి మందగించడం, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే భారత కరెన్సీ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఇప్పటికే పలు రాష్ట్రాలు



తమ ఉద్యోగులకు వారానికి రెండు రోజులు 'వర్క్ ఫ్రమ్ హోమ్' సౌకర్యాన్ని కూడా కల్పించాయి.

# ప్రధాని మోదీ పిలుపు..

### 2 కిలోమీటర్లు కాలినడకన వెళ్లిన సిక్కిం ముఖ్యమంత్రి



ఇంధనం పొదుపు చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ సోమవారం ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు తన అధికారిక నివాసం నుంచి 2 కిలోమీటర్లకు పైగా నడిచారు. కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి టాక్సీలో తన నివాసానికి తిరిగి వచ్చారు. పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న వేళ ఇంధన వినియోగాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు గత కొద్ది రోజులుగా ఆయన అధికారిక నివాసంలోని సమీప ప్రాంతాలకు కాలి నడకనే వెళు తుండటం గమనార్హం. ఇంధన పొదుపు కోసం రహదారులపై ప్రభుత్వ వాహనాలు శని, ఆదివారాల్లో సరి-బేసి నిబంధనలను పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ నిబంధన నుంచి ప్రైవేటు వాహనాలకు మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మరిన్ని ఇంధన పొదుపు చర్యలను త్వరలోనే అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

### రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్ళు..

## స్పందించిన కేంద్రం




అమెరికా ఆంక్షలు ఉన్నా లేకపోయినా రష్యా నుంచి చమురు కొనుగోళ్ళు కొనసాగుతాయని భారత్ స్పష్టం చేసింది. దేశీయ ఇంధన అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగా ముడి చమురు దిగుమతులు ఉంటాయని తెలిపింది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై అమెరికా ఆంక్షల మినహాయింపు గడువు ముగిసిన నేపథ్యంలో కేంద్రం దీనిపై స్పందించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు. రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసిందని తెలిపారు. ఆంక్షలను సడలించినప్పుడూ మాస్కో నుంచి చమురు దిగుమతి చేసుకున్నామని అన్నారు. ఇప్పుడు కూడా ఆ కొనుగోళ్ళు కొనసాగుతాయని తెలిపారు. చమురు ఏ దేశం నుంచి కొనాలనేది పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు. అందువల్ల అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా లేకపోయినా మనకు ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. దేశంలో చమురు కొరత లేదని తెలిపారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, రష్యా చమురు కొనుగోలు చేసేందుకు భారత్ సహా ప్రపంచ దేశాలకు అనుమతిస్తూ అమెరికా ఆంక్షలు సడలించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే సముద్రంలో ఉన్న రష్యా చమురు నౌకల నుంచి మాత్రమే ఈ కొనుగోళ్ళు జరపాలని గతంలో తెలిపింది. ఆ గడువు మే 17తో ముగిసిన నేపథ్యంలో దేశంలో చమురు కొరతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో, కేంద్రం స్పందించింది.

RNI No Tel / 2012 /4241
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

19 మంగళవారం మే 2026

## 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గండి గంగమ్మ శాలువాతో సన్మానించిన తుమ్మలూరు సర్పంచ్ ఆండాలు కృష్ణ యాదవ్



హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 18
100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గండి గంగమ్మ గారిని శాలువా సన్మానించిన తుమ్మలూరు సర్పంచ్ ఆండాలు కృష్ణ యాదవ్ ఈ కార్యక్రమంలో గండి గంగమ్మ గారు మాట్లాడుతూ ఆమె తిన్న పోస్ట్ కి ఆహారం గురించి చెప్పడం జరిగింది ఇప్పుడు ఉన్న పిల్లలు కూడా పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని గండి గంగమ్మ గారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కూతుళ్లు అల్లుళ్లు మనవళ్లు మనవరాళ్లు బంధుమిత్రుడు పాల్గొన్నారు

## రాచులూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ తిరుగమల్ల సుమలత కృష్ణ ఆధ్వర్యంలో డిఎంఎఫ్ నిధుల ద్వారా 6 లక్షల వ్యయంతో 114 మీటర్ల పొడవైన అండర్ డ్రైనేజీ



హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 18
అండర్ డ్రైనేజ్ పనులు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి గారు వార్డు సభ్యులు కొత్త శేఖర్, దంతోజు రాజ్యలక్ష్మి, గానుగుపేట శేఖర్, గానుగుపేట రాజు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని గ్రామ అభివృద్ధికి తమ సహకారం అందించారు గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ సౌకర్యాలు కల్పించే దిశగా ఈ పనులు కొనసాగుతున్నాయి

## రాచులుర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 10 రాచులూరు గ్రామ సర్పంచ్ తిరుగమల సుమలత కృష్ణ గారి ఆధ్వర్యంలో,



హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 17
రాచులురు క్రికెట్ ప్రీమియం లిగ్ సీజన్ 10 రాచులురు గ్రామ సర్పంచి తిరుగమల్ల సుమలత సుమలత కృష్ణ ఆధ్వర్యంలో వార్డు మెంబర్ల సహకారంతో ఘనంగా నిర్వర్తిస్తున్న రాచులూరు క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 10 కు గ్రామ యువత, క్రీడా అభిమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ ఒక టోర్నమెంట్లో 5 టీం లు పాల్గొంటున్నాయి 1 రాయల్ చాలెంజ్ బెంగళూరు 2 పంజాబ్ సూపర్ కింగ్స్ 3 చెన్నై సూపర్ కింగ్స్ 4 సన్రైజర్స్ హైదరాబాద్ 5 ముంబై ఇండియన్స్ ఈ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగి, గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తి, ఐక్యత మరియు స్నేహభావం మరింత పెరగాలని ఆకాంక్షిస్తున్నాము. ఆటలో గెలుపోటములు సహజం. క్రీడా స్ఫూర్తి నిజమైన విజయం

## రంగారెడ్డి జిల్లా 'దిశా' కమిటీ సభ్యులుగా తుమ్మలూర్ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్ నియామకం




**తుమ్మలూర్:**

హైదరాబాద్ స్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 17
రంగారెడ్డి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (ఐ×యూనావూ) సభ్యులుగా మహేశ్వరం నియోజకవర్గం, మండలం, తుమ్మలూర్ గ్రామ సర్పంచ్ లిశ్రీమతి తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్లి నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ (IDOC) కొంగరకలాన్ లో శనివారం నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకాల సమీక్షా సమావేశంలో వారు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో వారు చూపిస్తున్న చొరవ, నిరంతర కృషిని గుర్తించి ఈ కమిటీలో సభ్యులుగా అవకాశం కల్పించడం పట్ల తుమ్మలూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ... జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా మరియు పథకాల సమర్థవంతమైన అమలుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, ఈ అవకాశం దక్కడానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుసుమ రైతులను ఆదుకోవాలని బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే17 )
బొక్క నర సింహారెడ్డి
ఆధ్వర్యంలో మండల పరిధిలోని నేదునూర్ గ్రామ రైతులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారిని కలవడం జరిగింది ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం వారు వారికి ఉన్న కోట అయిపోయిందని మేము ఏమి చేయలేము అని అంటున్నారు ఈ యొక్క పంట వివరములు అగ్రికల్చర్ వారి రికార్డుల్లో నమోదు అయి ఉన్నది 700 ఎకరాలు అని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది కావున తమకు దయచేసి కేంద్ర ప్రభుత్వం సంబంధిత అధికారులతో చర్చించి మా గ్రామంలోని రైతులు పండించిన 6000 క్వింటాళ్ళ ధాన్యం ప్రభుత్వం వారు కొనుగోలు చేసే విధంగా సహకరించి మాకు న్యాయం చేయగలరని విన్నవించుకున్నారు రైతుల బాధలు విన్న కిషన్ రెడ్డి గారు పంటలు కొనుగోలు చేసి మీకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హెల్మెట్ దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు తెరటి లక్ష్మణ్ ముదిరాజ్ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మల్లె



కృష్ణ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి మండల సీనియర్ నాయకులు గంగుల కృష్ణారెడ్డి సోమరాజు వెంకటేష్ మాసన్న గారి వెంకట్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు అధ్యక్షులు ఇంద్రకంటి రవీందర్ గౌడ్ మైసయ్య మరియు నేదునూరు గ్రామ రైతులు పాల్గొన్నారు

## నల్లగొండ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు చేయాలంటూ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహాధర్నా





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి నల్గొండ
నల్లగొండ కలెక్టరేట్ ముందు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు మహా ధర్నా లో పాల్గొని, జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి =ా ప్రవీణ్ కుమార్, బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు,మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్, ఎన్.భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, కృష్ణా రెడ్డి, రేగట్టే మల్లికార్జున రెడ్డి, ప్రసన్నరాజ్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మందడి సైదిరెడ్డి గారు తదితరులు

## పెట్రోలు, డీజిల్, సిఎన్జి ధరల పెంపు ప్రజలపై ఆర్థిక దాడి కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరల పెంపును వెనక్కి తీసుకోవాలి డాక్టర్ పిట్ట వరప్రసాద్



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి కాకినాడ
మే 18, 2026:
పెట్రోలు, డీజిల్పై లీటరుకు సుమారు రూ.3 వరకు, సిఎన్జిపై కిలోకు రూ.2కు పైగా ధరలు పెంచడం దేశ ప్రజలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక దాడి అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వరప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఇటీవలే దేశవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగిన నేపథ్యంలో, సామాన్య ప్రజల జీవనం మరింత భారమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ
"ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ పరిస్థితిలో పెట్రోలు, డీజిల్, సిఎన్జి ధరలను పెంచడం వల్ల రవాణా ఛార్జీలు, కూరగాయలు, పాలు, ఆహార పదార్థాల ధరలు మరింత పెరిగి సామాన్య ప్రజల నడ్డి విరిగే పరిస్థితి ఏర్పడుతుంది. కార్మికులు, ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, రైతులు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతారు" అని పేర్కొన్నారు.
ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరల పేరుతో ప్రజలపై భారాలు మోపడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చి, ఎన్నికలు ముగిసిన వెంటనే ధరల పెంపులతో ప్రజలను మోసం చేయడం మోడీ ప్రభుత్వానికి అలవాటైందని మండిపడ్డారు.
పెట్రోలు, డీజిల్ను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చి ప్రజలకు ఉపశమనం కల్పించాలని దేశవ్యాప్తంగా డిమాండ్లు వస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ఇంధన ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ పిట్టా వరప్రసాద్ హెచ్చరించారు.

## సేవారంగంలో విశిష్ట సేవలకు కొల్లూరు యాదగిరికి అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 18:-
చెన్నైలోని భారతీయ విద్యా భవన్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సేవారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు కొల్లూరు యాదగిరికి యునైటెడ్ అమెరికన్ యూనివర్శిటీ ప్రతిష్టాత్మక డాక్టరేట్ ప్రదానం చేసింది. సీనియర్ అయ్యప్ప గురుస్వామిగా సేవా కార్యక్రమాల్లో అంకితభావంతో కొనసాగుతున్న యాదగిరి ఈ గౌరవాన్ని అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సేవారంగంలో తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అంతర్జాతీయ పురస్కారం లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. గతంలో హైదరాబాద్లోని రవీంద్రభారతి లో సేవారత్న అవార్డు అందుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సేవా కార్యక్రమాలను భార్య, పిల్లల సహకారంతో మరింత విస్తృతంగా కొనసాగిస్తున్నట్టు తెలిపారు. డాక్టరేట్ పురస్కారం అందుకున్న తర్వాత తనపై మరింత బాధ్యత పెరిగిందని, సమాజానికి ఇంకా ఎక్కువ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతానని యాదగిరి పేర్కొన్నారు. తాను నిర్వహించిన సేవా కార్యక్రమాలకు లభించిన ఈ అంతర్జాతీయ గౌరవం సమాజం పట్ల తన బాధ్యతను మరింత పెంచిందని ఆనందం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి అమృతవల్లి, మద్రాసు హైకోర్టు న్యాయవేత్త వెంకటేశన్, గొనే నర్సింహ గౌడ్, రష్యా రాయబారి ప్రతినిధులు, రిజిస్ట్రార్ డాక్టర్ బాపూజీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరిని శాలువాతో సత్కరించి ఘనంగా అభినందనలు తెలిపారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# కెమిస్ట్ ల సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించాలి

## హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కి విజ్ఞప్తి చేసిన కెమిస్ట్ లు

హైదరాబాద్, మే 18: దేశ వ్యాప్తంగా కెమిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించి పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘీసులాల్ జైన్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సోమవారం హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని కలిసి వినతి పత్రం అందజేశారు. కెమిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ... ఈ నెల 20వ తేదీన ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్త మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వాలని వారు ఎంపీ అసదుద్దీన్ ను కోరారు. అన్ లైన్ ద్వారా మెడిసిన్ విక్రయాలు, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నకిలీ, నాణ్యత లేని మందుల విక్రయాలను పూర్తిగా అరికట్టాలని, ఇది ప్రజారోగ్య భద్రతకు అత్యంత అవసరమని అన్నారు.



# రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్ ఎస్టేట్ 18మే
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు, "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ,మంచిర్యాల జిల్లా చెన్నూరు శాసన సభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, పరిశ్రమలు & మైనింగ్ శాఖ మంత్రివర్యులు డా. గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మార్గదర్శకత్వంలో క్యాతనపల్లి మునిసిపాలిటీ రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్య పోరాటం నుండి సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణ వరకు నిరంతరం ప్రజల పక్షాన నిలిచిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి మహానేతల ఆశయాలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందన్నారు. రైతులకు భరోసా కల్పించే రైతు భరోసా, మహిళల ఆర్థిక సాధికారత కోసం మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, యువత ఉపాధి అవకాశాల కల్పన, పేదలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. క్యాతనపల్లి మునిసిపాలిటీ, చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి నేతృత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమం ద్వారా పార్టీని బూత్ స్థాయి నుండి మరింత బలోపేతం చేయడం, యువతకు అవకాశాలు కల్పించడం, సామాజిక వర్గాల సమన్వయంతో పార్టీ నిర్మాణాన్ని విస్తరించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నూతన కార్యవర్గంలో బీసీ, ఎస్సీ, కార్మిక, యువజన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబాటుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీకి అసలైన బలం కార్యకర్తలేనని, కష్టకాలంలో కూడా పార్టీ జెండాను మోసిన కార్యకర్తల త్యాగాలు ఎన్నటికీ మరువలేమన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లే బాధ్యతను ప్రతి నాయకుడు, కార్యకర్త సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్యాతనపల్లి మునిసిపాలిటీ రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. వైస్ ప్రెసిడెంట్లు, అకుల రాజయ్య, పనస రాజయ్య, కాసర్ల ప్రకాష్, కట్కూరి శ్రీనివాస రెడ్డి, మందా సృజన, బత్తుల శ్రీనివాస్. జనరల్ సెక్రటరీలు: మేకల శ్రీనివాస్, బత్తుల వేణు, గోపు రాజం, మేకల సురేందర్, అరం విద్యాసాగర్ రెడ్డి, ఎర్రబెల్లి రాజేష్, ఎల్పుల సత్యనారాయణ. స్పోక్స్ పర్సన్: మాదాసు రాజ్ కుమార్. సెక్రటరీలు: నర్రా శ్రీనివాస్, పైడాకుల శ్రీనివాస్, కునరపు శివ కుమార్, బుర్కల విక్రమ్ గౌడ్, మల్యాల బాలకృష్ణ, గంగారపు సత్యపాల్, గొల్ల మల్లేష్, బైర మల్లేశం, వేణిగళ్ల శ్రీనివాసరావు, రాపాక రాజు, కుమ్మరి సాయి కృష్ణ. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్: పండిన కృష్ణ, పొగుల లచ్చులు, కనుకుంట్ల కనకయ్య, నమాని కోటేశ్వరరావు. మీడియా & కమ్యూనికేషన్: కుర్మ సురేందర్.
సోషల్ మీడియా కమిటీ: బొద్దుల ప్రేమ్ సాగర్ (కన్వీనర్), గుర్రం అనిల్ కుమార్ (కో-కన్వీనర్). ఈ నూతన కార్యవర్గం పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సేవే మా ధ్యేయం కాంగ్రెస్ పార్టీ విజయమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్, సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్ గౌడ్, గాండ్ల సమ్మయ్య, మహిళా నాయకులు కొండవేణ పుష్ప, కొలిపాక దీప తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డి కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం, మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 18:-
బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లోని నాగిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి, అభివృద్ధి పనులకు సహకారం అందించాలని కోరారు. దీనిపై స్పందించిన మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కార మార్గాలు అమలు చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు.
ఈ నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా పద్మా పూల్ సింగ్, అధ్యక్షుడిగా వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా సి.హెచ్. వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా సోమయాజులు, జాయింట్ సెక్రటరీలుగా సతీష్, పావని కిరణ్, ఖజాంచిగా పద్మావతి బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా అడ్వైజర్లుగా రఘునాథ్, సాయి ప్రసాద్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా హరికృష్ణ, వెంకటేశ్వర్లు మరియు కార్యవర్గ సభ్యులు రాంబాబు, నవీన్ కుమార్, ముకుంద్, నాగరాజు, మంజుష, లీలావతి తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరిగూడ గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో వినతి

హైదరాబాద్ ఎస్టేట్ స్టేట్ ప్రతినిధి మే 18:-
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో గత కొంతకాలంగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా తరచూ కరెంటు పోవడం, తక్కువ వోల్టేజ్ రావడం వంటి సమస్యల కారణంగా ఇళ్లలో ఉపయోగించే ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, టీవీలు, మోటార్లు తదితర గృహోపకరణాలు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం మరియు రాత్రి సమయాల్లో లో వోల్టేజ్ సమస్య మరింత అధికమవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్య కారణంగా గ్రామ ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తంగా మారిందని, వ్యవసాయ పనులు మరియు ఇతర అవసరాలపై కూడా ప్రభావం పడుతోందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఉప్పరిగూడ గ్రామ ప్రజలు ఈరోజు ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో ఉన్న విద్యుత్ మరియు లో వోల్టేజ్ సమస్యలను తక్షణమే పరిశీలించి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల మరమ్మతులు చేపట్టి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కారం చూపించాలని ప్రజలు అధికారులను విజ్ఞప్తి చేశారు.




## నిజమైన ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయండి



హైదరాబాద్, మే 18: తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన నిజమైన ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని కాచిగూడకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సునిల్ బిడ్లాన్ నేతృత్వంలో పలువురు ఉద్యమకారులు సోమవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు మోతే శోభన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. టీఆర్ఎస్ వ్యవస్థాపకులలో ఒకరుగా ఉన్న సునిల్ బిడ్లాన్ అప్పట్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి పోలీస్ స్టేషన్లలో కేసుల్లో ఇరుకుని ఆర్థికంగా ఎంతో నష్టపోయారు. ఇప్పటికీ తెలంగాణ ఉద్యమకారుల పక్షాన పోరాటం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, కట్టా సుధాకర్, అంజిగౌడ్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి పిఆర్ ఓ గా రాజ్ కుమార్

హైదరాబాద్, మే 18: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ) జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి రాందాస్ ఆత్వలే రెండు తెలుగు రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ప్రజా సంబంధాల అధికారి (పీఆర్ఓ)గా టి.రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంచార్జీ పేరం శివనాగేశ్వర రావు గౌడ్ చేతుల మీదుగా రాజ్ కుమార్ నియామకపు పత్రాన్ని అందుకున్నారు. పార్టీ అధినేత, కేంద్రమంత్రి ఆదేశాల మేరకు రాజ్ కుమార్ ను నియమించినట్లు శివనాగేశ్వర రావు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాచిగూడలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పార్టీ అభివృద్ధి తో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్ళి పార్టీకి మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషిచేస్తానని తెలిపారు. ప్రజలకు, పార్టీకి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారారం కోసం తనవంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



# మద్దూరి నర్సింహులుకు పీహెచ్ డీ

హైదరాబాద్, మే 18: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో మద్దూరి నర్సింహులు డాక్టరేట్ పట్టా (పిహెచ్ డీ) సాధించారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన నర్సింహులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తి చేసి కాచిగూడలో ఉంటూ ఉన్నత చదువులు చదువుకుంటున్నాడు. 'మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ సాంకేతికతలను ఆధారంగా చేసుకొని డిజిటల్ మార్కెటింగ్ లో లీడ్ కన్వర్షన్ ప్రక్రియను సమగ్రంగా అంచనా వేసే విధానాలపై ఆయన పరిశోధన చేశారు. తమిళనాడు. కాంచీపురంలోని శ్రీ చంద్రశేఖర సరస్వతి విశ్వ విద్యాలయంకు తన పరిశోధన పత్రాలను సమర్పించారు. పరిశోధనకు సంబంధించిన పీహెచ్ డీ వైవా పరీక్షను ఇటీవల పూర్తి చేసుకుని పీహెచ్డీ సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం కాచిగూడ లోని సద్గుణబాల కార్యాలయంలో నర్సింహులును ఆర్ఎస్ఎస్ నేత డిఆర్ఎస్ నరేంద్ర, విద్యావేత్తలు, ప్రముఖులు అభినందించి సత్కరించారు.



# 90 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్న కుమారుడికి వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని తల్లి వేడుకోలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 18:-
మీరుపేట్‌కు చెందిన దాసరి సునిత తన కుటుంబ పరిస్థితిని వివరించుకుంటూ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. తన ఇద్దరు కుమారుల్లో చిన్న కుమారుడు 90 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్నాడని, చిన్నప్పటి నుంచే శారీరక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటం, తాను చదువు లేకపోవడం వల్ల ఇప్పటివరకు అంగవైకల్య ధృవీకరణ పత్రం తీసుకోలేకపోయామని తెలిపారు. తన కుమారుడి ఆరోగ్య పరిస్థితి రోజురోజుకు మరింత క్లిష్టంగా మారుతోందని, వైద్య ఖర్చులు భరించడం కుటుంబానికి భారంగా మారిందని సునిత పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి పూర్తి అవగాహన లేకపోవడంతో ఇప్పటి వరకు ఎటువంటి సహాయం పొందలేకపోయామని చెప్పారు. ప్రస్తుతం కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో జీవనం సాగిస్తోందని, కుమారుడి సంరక్షణ కోసం రోజువారీ పనులకు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.
ఈ నేపథ్యంలో తన కుమారుడికి అంగవైకల్య ధృవీకరణ పత్రం మంజూరు చేసి, వికలాంగ పింఛన్ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకున్నారు. ప్రభుత్వ సహాయం అందితే తన కుమారుడికి అవసరమైన వైద్యం, సంరక్షణ కల్పించగలమని తెలిపారు. తమ కుటుంబ పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించి తక్షణ సహాయం అందించాలని ప్రజావాణి అధికారులను దాసరి సునిత అభ్యర్థించారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
19 మంగళవారం మే 2026

## మర్రిగూడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా రాంబాబు ...



హైదరాబాద్ ఎస్టేట్ మర్రిగూడ 18: నల్గొండ జిల్లా మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు నిర్వహించిన బి. రాంబాబు ను మర్రిగూడ ఎస్ఐగా నియమించారు. ఈ మేరకు పోలీసు యంత్రాంగం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు .మర్రిగూడ మండలంలో బాధ్యతలు నిర్వహించిన ఎస్సై మునగాల కృష్ణారెడ్డి వి.ఆర్ కు అటాచ్ చేశారు.మర్రిగూడ ఎస్సైగా మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు నిర్వహించిన బి. రాంబాబు ను మర్రిగూడ ఎస్ఐగా నియమించారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం మర్రి నిర్వహించిన మునగాల కృష్ణారెడ్డి వి ఆర్ కు అటాచ్ చేసినట్లు తెలిసింది.

## ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఆశ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 18:-
జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు తమ సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వ వ్యవస్థకు వెన్నెముకలా పనిచేస్తున్నప్పటికీ, ఇప్పటికీ తగిన గుర్తింపు మరియు స్థిరమైన వేతన సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రత్యేకించి గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, టీకాల కార్యక్రమాలు, అంటువ్యాధుల నివారణ, కుటుంబ నియంత్రణ అవగాహన వంటి అనేక సేవలను నిరంతరం అందిస్తున్నామని తెలిపారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించామని గుర్తు చేశారు. అయినప్పటికీ తమకు కనీస ఉద్యోగ భద్రత కూడా లేకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రతి నెల 1వ తేదీన పారితోషికం చెల్లించే విధానాన్ని అమలు చేయాలని, ఆశా వర్కర్లకు కనీసం రూ.18 వేల స్థిర వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సేవలందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కవిత విజ్ఞప్తి చేశారు.

## నిజామాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారు

### : ధర్మపురి అర్వింద్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాను పూర్తిగా విస్మరించి ప్రజలకు 'పంగనామాలు' పెట్టారని మండిపడ్డారు. ముఖ్యంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కాలనే కుట్రతోనే, ఆయన సొంత జిల్లా అయిన నిజామాబాద్‌కు రేవంత్ రెడ్డి మొండిచేయి చూపించారని ఆరోపించారు. జిల్లాకు ఇంత అన్యాయం జరుగుతుంటే మహేష్ కుమార్ గౌడ్ ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఇక్కడ తిరుగుతున్నారంటూ అరవింద్ ఘాటుగా ప్రశ్నించారు. నిజామాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్ ఇస్తామని నాడు హామీ ఇచ్చి, నేడు ఆ ఊసే ఎత్తకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, దీనికి ప్రజలే త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిజామాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ పనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్వింద్ విమర్శించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ. 162 కోట్లు అవసరం కాగా, ప్రభుత్వం కేవలం రూ. 10 కోట్లు మాత్రమే కేటాయించిందని, కనీసం 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదని వివరించారు. దేవుళ్ళకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా మోసం చేసిన రేవంత్ రెడ్డికి, ప్రజలను మోసం చేయడం ఒక లెక్కా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ హయాంలో ఈ డ్రైనేజీ పనులు ఎప్పటికీ పూర్తికావని ఆయన కుండబద్దలు కొట్టారు. బుల్లెట్ రైల్ కారిడార్, 'ఫ్యూచర్ సిటీ' వ్యవహారాల్లో కూడా ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, గతంలో నగరాన్ని అప్‌గ్రేడ్ చేస్తానన్న కేసీఆర్‌నే నమ్మని ప్రజలు, ఇప్పుడు రేవంత్ రెడ్డి చెబుతున్న లేని ఫ్యూచర్ సిటీని అస్సలు నమ్మరని చురకలు అంటించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు, జాతీయ పరిణామాలపై అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2039 వరకు రాహుల్ గాంధీ దేశ ప్రధాని కాలేరని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే ప్రకటించారని, దీనర్థం దేశంలో ఇంకో పదేళ్ల పాటు బీజేపీ అధికారంలోనే ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నట్లేనని విశ్లేషించారు. రేవంత్ రెడ్డి మోసపూరిత రాజకీయ నాయకుడని... కోమటిరెడ్డి వెంకటరెడ్డి లాంటి నిజాయతీ గల నాయకుడిని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమిస్తే బాగుంటుందని కాంగ్రెస్ అధిష్ఠానానికి అర్వింద్ సూచించారు.

# మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలు

## ఉత్పత్తి లక్ష్యాల సాధనే ధ్యేయంగా ఉద్యోగులు పునరంకితం కావాలి.






హైదరాబాద్ ఎస్టేట్ 18మే
మంచిర్యాల జిల్లా మందమర్రి, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సి&ఎండి) డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు, సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు మందమర్రి ఏరియా పరిధిలోని రామకృష్ణాపూర్ సీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్ మరియు ఏరియా స్టోర్స్‌లలో మొదటి షిఫ్ట్ ఉద్యోగులతో ప్రత్యేక మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో అధికారులు హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశాలలో కంపెనీ నిర్దేశించుకున్న ఉత్పత్తి మరియు ఉత్పాదకత లక్ష్యాల సాధనపై సుదీర్ఘంగా చర్చించారు. భూగర్భ (అండర్‌గ్రౌండ్) మరియు ఓపెన్ కాస్ట్ గనులలో అత్యాధునిక యంత్రాల సరైన వినియోగం, ఉత్పాదకత పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు ఆర్థిక (ఫైనాన్స్) సంబంధిత విషయాలను అధికారులు కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే సవాళ్లు మరియు వాటిని అధిగమించి నిర్దేశిత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో చర్చించారు. గని ఉద్యోగులు యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను మరింత పెంచవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులందరూ పూర్తి నిబద్ధతతో, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సకాలంలో నిర్వర్తించడం మరియు పనితనాన్ని మెరుగుపరుచుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు ఇప్పకాయల లింగయ్య, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్ (ఏజీఎం - ఎఫ్&ఏ), సిహెచ్. అశోక్ (డీజీఎం పర్సనల్), కె. కిరణ్ కుమార్ (డీజీఎం - ఐఈడీ), రవి (ఐటీ డిప్యూటీ మేనేజర్), ప్రదీప్ (క్వాలిటీ ఇంచార్జ్), చంద్రమౌళి (ఎస్.ఈ - జు&వీ), ఐఈడీ మేనేజ్‌మెంట్ ట్రైనీ శ్యామ్ మరియు సీహెచ్‌పీ ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వరదలపై అప్రమత్తతకు రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్

## నెక్లెస్ రోడ్‌లో విపత్తు స్పందన విభాగాల సమన్వయ విన్యాసాలు

హైదరాబాద్ ఎస్టేట్ స్టేట్ ప్రతినిధి మే 18:-
హైదరాబాద్ నగరంలోని నెక్లెస్ రోడ్ హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో రాష్ట్ర విపత్తు నిర్వహణ కార్యక్రమాల భాగంగా నిర్వహించిన భారీ వరదల మాక్ డ్రిల్‌లో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి మంత్రి అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలను పరిశీలించారు. మాక్ డ్రిల్ సందర్భంగా వరదల కారణంగా నీటిలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలను ప్రత్యేక బృందాలు ప్రదర్శించాయి. గాలితో నింపే లైఫ్ బోట్లు వినియోగం, అత్యవసర సహాయక చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్లు, సాంకేతిక పరికరాల వినియోగం వంటి అంశాలను ప్రత్యక్షంగా చూపించారు. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడ కొనసాగుతున్న రక్షణ చర్యల ప్రదర్శనను వీక్షించారు. ఈ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే పోలీస్, ఫైర్, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్‌ఎంసీ, హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశుసంవర్ధక, వెటర్నరీ



శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై విపత్తు సమయంలో సమన్వయంతో పనిచేసే విధానాలను ప్రదర్శించారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ ఆదేశాలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 18:-
జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం జిల్లా స్థాయిలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీఎం, డీసీఎస్ఓ, డీఆర్‌డీఓ, డీఎంఓ, డీఎల్‌ఎంఓ, డీసీఓ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. జిల్లాలో సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తూ అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 37 పీపీసీ కేంద్రాలను ప్రారంభించి, వాటి ద్వారా 7,187 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ కొనుగోళ్లకు సంబంధించి రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు



క్షేత్ర స్థాయిలో పర్యటనలు నిర్వహించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. రైస్ మిల్లర్లు తమ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలని, ఎలాంటి నాణ్యత కోతలు లేదా తరుగు విధించకుండా ధాన్యాన్ని స్వీకరించాలని స్పష్టం చేశారు. మిల్లుల వద్ద వాహనాలు ఒక రోజు కంటే ఎక్కువ కాలం నిల్వ ఉండకూడదని హెచ్చరిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏఈఓలు ధాన్యం నాణ్యతను సక్రమంగా ధృవీకరించాలని, ధృవీకరణ అనంతరం నాణ్యతపై ఎటువంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణా కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించగా, డీఎల్‌ఎంఓ వెయ్‌బ్రిడ్జ్‌లను తనిఖీ చేసి అన్ని ప్రాంతాల్లో తూకం ఒకే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా సమస్యాత్మక కొనుగోలు కేంద్రాలను ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు జిల్లా అధికారులకు అదనపు కలెక్టర్ మరియు ఈఓఈడీ (రెవెన్యూ) ప్రత్యేక బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు.

# యువతిపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్.

## వేగంగా స్పందించిన ఇబ్రహీంపట్నం పోలీసులు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 18:-
ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో యువతిపై లైంగిక దాడి జరిగిన ఘటనలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాధిత యువతి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధిత యువతి మరియు ఉడతల ఉదయ్ అనే యువకుడు ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని ఒక ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నారు. ఒకే తరగతిలో చదవడం వల్ల ఇద్దరి మధ్య కొంతకాలంగా పరిచయం ఏర్పడింది. ఈ నెల 14వ తేదీ రాత్రి సమయంలో టీ తాగుదామని చెప్పి నిందితుడు యువతిని కారులో తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అనంతరం దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో కొంతసేపు తిరిగిన తరువాత తిరిగి ఇబ్రహీంపట్నం వైపు ప్రయాణం కొనసాగించాడు. మార్గమధ్యంలో మద్యం కొనుగోలు చేసి, బీడీఎల్ రోడ్డుకు తీసుకెళ్లి బాధితురాలికి బలవంతంగా మద్యం తాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తర్వాత మత్తులో ఉన్న ఆమెను ఇబ్రహీంపట్నంలోని ఓ గదికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడు ఉడతల ఉదయ్‌ను మే 18న అదుపులోకి




తీసుకుని కోర్టులో హాజరు పరచగా, రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు వెల్లడించారు. మహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు.

# ఒంటరిగా ఉండేందుకు కూడా సిద్ధమే: సారా అలీ ఖాన్

బాలీవుడ్ యంగ్ హీరోయిన్ సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ సింగ్, వామికా గబ్బి, ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'పతి పత్ని ఔర్ వో దో' ఇటీవల మే 15న విడుదలై, బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతోంది. నేటితరం ప్రేమకథలు, ఆధునిక వైవాహిక బంధాల్లో ఎదురయ్యే ఆచరణాత్మక సమస్యలను ఈ సినిమాలో ఎంతో ఆసక్తికరంగా చూపించడంతో ప్రేక్షకులకు ఇది బాగా కనెక్ట్ అవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సారా అలీ ఖాన్ పెళ్లి బంధంపై తనకున్న ప్రాక్టికల్ ఆలోచనలను, తన వ్యక్తిగత అభిప్రాయాలను ఎంతో ఓపెన్‌గా పంచుకున్నారు. తన వ్యక్తిగత జీవితంలో, చుట్టుపక్కల కొన్ని పెళ్లి బంధాలు విఫలమై విడిపోవడాన్ని కళ్లారా చూసిన సారా, వివాహం అనే వ్యవస్థను కేవలం ఊహల్లో చూసి తేలిపోనని స్పష్టం చేశారు. మనం పెరిగిన వాతావరణం, మన చుట్టూ చూసే సంఘటనల నుంచే మన ఆలోచనలు పుడతాయని పేర్కొంటూ, హడావుడిగా పెళ్లి చేసుకుని బాధపడే కంటే కాస్త సమయం తీసుకుని సరైన వ్యక్తి దొరికే వరకు వేచి చూడటం ఎంతో ఉత్తమమని ఆమె అభిప్రాయపడ్డారు. ఒకవేళ తన జీవితంలోకి సరైన భాగస్వామి దొరకకపోతే, ఎవరికోసం తనను తాను మార్చుకోకుండా జీవితాంతం ఒంటరిగా ఉండటానికైనా సిద్ధమేనని సారా తెగేసి చెప్పారు. నన్ను ఎవరో వచ్చి సంపూర్ణురాలిగా చేయాల్సిన అవసరం లేదని, ఒక సంపూర్ణమైన మనిషిగా సొంతంగా ఎదగడానికే తాను ప్రాధాన్యత ఇస్తానని సారా ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తనకంటూ ఉన్న ప్రత్యేక గుర్తింపును గౌరవిస్తూ, తన సంతోషాన్ని పంచుకునే వ్యక్తి దొరికినప్పుడే పెళ్లి గురించి ఆలోచిస్తానని చెబుతూ, ప్రస్తుతానికి మాత్రం తన పూర్తి దృష్టి కేవలం కెరీర్, సొంత ఎదుగుదల, సినిమాలపైనే ఉందని ఆమె క్లారిటీ ఇచ్చారు.





# రేపు రాత్రి 11.52 గంటలకు 'డ్రాగన్' గ్లింప్స్..

## అధికారికంగా ప్రకటించిన మేకర్స్

యంగ్ టైగర్ ఎన్టీఆర్, సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'డ్రాగన్' (ప్రచారంలో ఉన్న పేరు) నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ వచ్చేసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఏకంగా 4 నిమిషాల 35 సెకన్ల సుదీర్ఘ నిడివితో ఈ గ్లింప్స్ ఉండబోతుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 'డ్రాగన్' రాత్రి 11:52 గంటలకు ఈ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో పాటు ఎంపిక చేసిన కొన్ని థియేటర్లలో కూడా ఈ వీడియోను ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ భారీ గ్లింప్స్‌కు సెన్సార్ బోర్డు నుంచి ఖ/ూా 16+ రేటింగ్‌తో ధ్రువీకరణ పత్రం కూడా లభించింది. "విధ్వంసం మరో రేంజ్‌లో ఉంటుంది" అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ అంచనాలను మరింత పెంచేసింది. 'ఆర్ఆర్ఆర్', 'దేవర' వంటి భారీ చిత్రాల తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న సినిమా కావడం, 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రశాంత్ నీల్ దర్శకుడు కావడంతో 'డ్రాగన్'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటివరకు ఫస్ట్ లుక్ కూడా విడుదల కాకపోవడంతో నిరాశలో ఉన్న అభిమానుల ఆకలి తీర్చేలా ఈ భారీ గ్లింప్స్ ఉండబోతోందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# పవన్ కల్యాణ్‌లో ఆ లక్షణం అద్భుతం..

# చేతల్లో చూపిస్తున్న నాయకుడు: అడివి శేష్

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనదైన పాలనా శైలితో రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సాధారణ ప్రజల్లోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి క్షేత్రస్థాయి సమస్యలపై ఆయన చూపిస్తున్న చొరవ, తీసుకుంటున్న నిర్ణయాలు సర్వత్రా చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఆయన నాయకత్వ పటిమపై టాలీవుడ్ విలక్షణ నటుడు అడివి శేష్ సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపించారు. పవన్ కల్యాణ్ నిజమైన ప్రజా నాయకుడని కొనియాడారు. ప్రజల కష్టాలను విని వెంటనే స్పందించే గుణం నిజమైన నాయకుడికి ఉండాల్సిన ప్రాథమిక లక్షణమని, ఆ లక్షణం పవన్ కల్యాణ్‌లో పుష్కలంగా ఉందని అడివి శేష్ తన పోస్టులో పేర్కొన్నారు. "సమాజంలో మార్పు కోసం నిరంతరం తపించే పవన్ గారి వ్యక్తిత్వం ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రజలు ఎదుర్కొనే వివిధ సమస్యల పట్ల ఆయన చూపే నిబద్ధత, చొరవ నిజంగా



అసాధారణమైనవి" అని శేష్ కొనియాడారు. సామాన్యుల బాధలను విన్న వెంటనే వాటి పరిష్కారానికి స్పందించే తత్వం అందరు నాయకుల్లోనూ చూడలేమని, అది పవన్ కల్యాణ్ ప్రత్యేకత అని ఆయన స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, అధికారులతో నిర్వహిస్తున్న సమీక్షలు జాతీయ స్థాయిలోనూ ఆసక్తి రేపుతున్నాయి. కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, వ్యవస్థలో మార్పు తెచ్చే వ్యక్తిగా ఆయన వ్యవహరిస్తున్న తీరు పట్ల సినీ ప్రముఖులు సైతం ఆకర్షితులవుతున్నారు.

సామాన్యుల కష్టాలను తనవిగా భావించి, కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతలతో తన నాయకత్వాన్ని నిరూపించుకుంటున్నందునే పవన్ కల్యాణ్ ప్రజల హృదయాల్లో బలమైన స్థానం సంపాదించుకున్నారని అడివి శేష్ అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ నాయకత్వ లక్షణాలపై అడివి శేష్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు ఈ పోస్ట్‌ను విస్తృతంగా షేర్ చేస్తున్నారు.


# టాక్సిక్ సినిమా ఆలస్యంపై నోరు విప్పిన యశ్



హీరో యశ్ తన కొత్త సినిమా 'టాక్సిక్' ఆలస్యంపై నోరు విప్పారు. ఈ చిత్రాన్ని గ్లోబల్ లెవెల్లో ప్లాన్ చేస్తున్నట్లు వివరించారు. అందుకే విడుదల తేదీని వాయిదా వేయాల్సి వచ్చిందని వెల్లడించారు. గీతూ మోహన్ దాస్ ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. టాక్సిక్ సినిమా జూన్ 4న విడుదల కావాల్సింది. కానీ ఈ ప్రాజెక్ట్‌ను మరింత పెద్దగా మార్చాలని నిర్ణయించారు. దీనివల్ల అభిమానులు నిరాశ చెందుతారని యశ్ అంగీకరించారు. భారత్‌లో షూటింగ్ మొదలవగానే విడుదలపై అంచనాలు ఉంటాయని అన్నారు. కానీ తన విజన్ మాత్రం చాలా పెద్దదని చెప్పారు. భారత్‌లో సినిమా ప్రకటించగానే మార్కెటింగ్ మొదలవుతుందని యశ్ అన్నారు. కానీ హాలీవుడ్‌లో సినిమా పూర్తయ్యాకే వ్యాపారం జరుగుతుందని చెప్పారు. అక్కడ పెట్టుబడిదారులు మొత్తం సినిమా చూశాకే నిర్ణయం తీసుకుంటారన్నారు. టాక్సిక్ సినిమాను కూడా అదే స్థాయిలో ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. అందుకే కొంచెం సమయం పడుతుందని, ఫ్యాన్స్ అర్థం చేసుకోవాలని కోరారు.

# మెగా158 కోసం చిరంజీవి హార్డ్ వర్క్...

## వర్కౌట్స్ వీడియో చూస్తే వావ్ అనాల్సిందే!



మెగాస్టార్ చిరంజీవి ఈ వయసులోనూ తన ఉత్సాహం, ఎనర్జీతో యువ హీరోలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం 'విశ్వంభర' వంటి భారీ సినిమాలో నటిస్తూనే, తన తదుపరి చిత్రం కోసం కూడా సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆయన జిమ్‌లో కఠినమైన వర్కౌట్లు చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో పంచుకోగా, అది వైరల్ అవుతోంది. దర్శకుడు బాబీతో తన 158వ సినిమా చేస్తున్నట్లు చిరంజీవి ప్రకటించారు. మే 21న ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తన ట్వీట్‌లో, "ప్రతిరోజూ పరిధులు దాటి పనిచేయడానికి దొరికే మరో అవకాశం. నా ప్రియమైన బాబీతో మరో గుర్తుండిపోయే ప్రయాణం కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా" అని పేర్కొన్నారు. ఈ వీడియోలో చిరంజీవి తీవ్రంగా చెమటోడుస్తూ కసరత్తులు చేయడం ఆయన డెడికేషన్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి చవీవస్త్రు158 అనే వర్కింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ వచ్చిన సంగతి తెలిసిందే. దాంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రస్తుతం చిరంజీవి వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమాలో నటిస్తున్నారు. ఆ సినిమా షూటింగ్ జరుపుకుంటుండగానే మరో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆయన స్పీడ్ కు నిదర్శనమని అభిమానులు అంటున్నారు. ప్రస్తుతం ఈ వర్కౌట్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ, మెగాస్టార్ డెడికేషన్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది.

# ప్రొఫైల్ కోసం పర్ఫెక్ట్ లుక్.. ఆకట్టుకుంటున్న శోభిత!

సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలు పంచుకునే ఫోటోలు అభిమానులను ఆకట్టుకోవడమే కాదు.. ఫాలోవర్స్ ను కూడా పెంచుతున్నాయి. అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు చాలా అందంగా, ట్రెడిషనల్ గా ముస్తాబయ్యి ఆకట్టుకుంటుంటే .. మరికొంతమంది గ్లామర్ డోస్ పెంచేసి సెగలు పుట్టిస్తున్నారు. ఇంకొంతమంది లేడీ బాస్ గెటప్లో మైమరపింప చేస్తున్నారు అనడంలో సందేహం లేదు. అలాంటి వారిలో అక్కినేని కోడలు శోభిత ధూళిపాల కూడా ఒకరు . అటు సంప్రదాయానికైనా ఇటు ఫ్యాషన్ సెన్స్ కైనా కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఈ ముద్దుగుమ్మ ..తాజాగా ప్రొఫైల్ కోసం పర్ఫెక్ట్ లుక్ లో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు.

తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఆ ఫోటోల కింద లింక్డ్ ఇన్ ప్రొఫైల్ కోసం అంటూ క్యాప్షన్ కూడా జోడించింది

ఇక ఈ ఫోటోలు కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో నెటిజన్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. లింక్డ్ ఇన్ ప్రొఫైల్ కోసం శోభిత ధూళిపాల చాలా అందంగా ముస్తాబయింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక ఇందులో నేవీ బ్లూ షూట్ ధరించి జుట్టును క్రాప్ చేసి చాలా స్టైలిష్ గా కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఇక మెడను సింపుల్ నెక్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసిన శోభిత స్టైలిష్ ఫోజులు ప్రేక్షకులను మెస్మరైజ్ చేసాయి. మొత్తానికైతే లింక్డ్ ఇన్ లో పెట్టడానికి ఈ ఫోటోలు షేర్ చేశాను అంటూ శోభిత చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. శోభిత విషయానికి వస్తే.. బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన ఈమె



విశాఖపట్నంలో లిటిల్ ఏంజెల్ స్కూల్, విశాఖ వ్యాలీ స్కూల్లో తన విద్యాభ్యాసం పూర్తి చేసింది. ముంబై యూనివర్సిటీ హెచ్ ఆర్ కాలేజ్ లో కామర్స్ అండ్ ఎకనామిక్స్ పూర్తి చేసిన ఈమె భరతనాట్యం, కూచిపూడి వంటి సాంప్రదాయ నృత్యాలలో శిక్షణ కూడా పొందింది. ఇండస్ట్రీలోకి రాకముందు మోడల్ గా కెరియర్ ను ఆరంభించిన శోభిత.. 2013 మిస్ ఇండియా అందాల పోటీలో పాల్గొని రెండవ స్థానంలో నిలిచింది. అలాగే 2013లో జరిగిన మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీలలో ఇండియా తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకట్టుకుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా పాపులారిటీ సొంతం చేసుకున్న శోభిత తొలిసారి అడివి శేష్ హీరోగా, మహేష్ బాబు నిర్మించిన మేజర్ సినిమాలో కీలకమైన పాత్ర



పోషించి, తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. 2016లో అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన రామన్ రాఘవ్ 2.0 లో తొలిసారి తెరపై కనిపించింది. బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఈ ముద్దుగుమ్మ.. అక్కినేని నాగచైతన్య తో ప్రేమలో పడి సౌత్ లో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది. ముఖ్యంగా నాగచైతన్యతో నిశ్చితార్థం జరిగిన తర్వాత

.టాలీవుడ్ లోనే కాదు ఇండియాలోనే అత్యంత ప్రజాదారణ పొందిన నటీమణిగా పేరు సొంతం చేసుకుంది ..ఇక 2024 ఆగస్టు 4న అన్నపూర్ణ స్టూడియోలో నాగచైతన్యతో ఏడడుగులు వేసింది శోభిత. పెళ్లి తర్వాత కూడా సినిమాలు, సిరీస్ లు చేస్తూ బిజీగా మారిపోయింది.